## సి.పి.ఐ.శత వార్షికోత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయండి. కాసర్ల నాగరాజు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు.

డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో జరిగే సి.పి.ఐ. శత వార్షికోత్సవ బహిరంగ సభను జయప్రదం చేసేందుకు శ్రేణులుసిద్ధం కావాలని సిపిఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమితి సభ్యులు కాసర్ల నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.భారత పార్లమెంటు చరిత్రలో 100 సంవత్సరాలు సుదీర్ఘ ప్రయాణం చేసిన ఏకైక పార్టీ సిపిఐ అని ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయనిదానికి ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులు నిలబడుతున్నారని భారతదేశంలో రానున్న కాలంలో మతోన్మాద పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లితుందని, భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని పోరాడిన పార్టీ సిపిఐ అని, భరత్ గడ్డపై 100 సంవత్సరాలుపూర్తి చేసుకుంటుందని ఈ ప్రస్థానంలో అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్మించినటువంటి పార్టీగా సిపిఐ ప్రజల హృదయాలలో నిలిచిందన్నారు. స్వతంత్రం అనంతరం అంతరాలు లేని సమాజం కోసం



భూసంస్కరణములు కోసం పీడిత తాడిత ప్రజలకు అండగా వెట్టి చాకిరికి విముక్తికై బానిసత్వానికి భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం నడిపి రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని దున్నే వానికి భూమి నినాదంతో దొరల గడీలను బద్దలు కొట్టి దున్నేవానికి భూమి పంచిన చరిత్ర సిపిఐదని అధికారం లేకున్నా పేదల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. డిసెంబర్ 26 ఖమ్మం వేదికగా జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని నాగరాజు అన్నారు.40 దేశాల నుంచి వామపక్ష ప్రతినిధులు హాజరవుతారని ఐదు లక్షల మంది ఈ బహిరంగ సభకు హాజరవుతారని మన జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా జోడే ఘాట్గాట్ కొమురం భీం నుండి ప్రచారబస్సు జాత ప్రారంభమైందని, అదేవిధంగా బాసర నుండి ఖమ్మం వరకు అన్ని జిల్లాలలో బస్సు జాతర జరుగుతుందని ఈనెల 19న మేడ్చల్ జిల్లా కూకట్పల్లికి సాయంత్రం 4 నాలుగు గంటలకు రావడం జరుగుతుందని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాసర్ల నాగరాజు కోరారు .

## విత్తనోత్పత్తితో అన్నదాతలకు అధిక లాభాలు

**డాక్టర్ ఎంవీ. నగేష్ కుమార్ డైరెక్టర్ సిడ్స్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వా విద్యాలయం**

**మహదేవునిపేటలోని రైతు పొలంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న డైరెక్టర్ సిడ్స్ డాక్టర్ ఎంవీ. నగేష్ కుమార్**




బిజినేపల్లి : రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లోనే నాణ్యమైన విత్తనోత్పత్తి చేపడితే అధిక లాభాలు ఆర్జించవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం, రాజేంద్రనగర్ డైరెక్టర్ సీడ్స్ డాక్టర్ ఎంవీ. నగేష్ కుమార్ అన్నారు. నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మహదేవునిపేట గ్రామానికి చెందిన మహిళా రైతు విజయ పోలంలో తాము పంపిణీ చేసిన కేఎన్ఎం-1638 అనే వరి రకం పంటను పరిశీలించి రైతులకు విత్తనోత్పత్తి ద్వారా కలిగే లాభాలను వివరించారు. నాగర్కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 1044 మంది ఉత్తమ రైతులను గుర్తించి వారందరికీ ఉచితంగా కేఎన్ఎం-1638 వరి విత్తనం అందజేసి విత్తనోత్పత్తిని ప్రోత్సహించినట్లు తెలిపారు. విత్తనోత్పత్తి చేపట్టే విత్తన రకం, పంట కాలం, నీటి వినియోగం, తెగుళ్ళను తట్టుకునే రకాలను ఎంపిక చేసుకొని విత్తుకోవాలని సూచించారు. విత్తనోత్పత్తి సాగులో తీసుకోవల్సిన జాగ్రత్తలను. యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించి ప్రోత్సహించారు. విత్తనోత్పత్తి చేపట్టడం ద్వారా రైతులకు విత్తన ఖర్చులు తగ్గడంతో పాటు కల్తీ లేని నాణ్యమైన విత్తనం సాగు చేసుకోవడం ద్వారా అధిక దిగుబడులు పొంది ఆదాయం పొందవచ్చని తెలిపారు. పాలెంలోని ఆర్ ఏ ఆర్ ఎస్ ఏడీఆర్ డాక్టర్ ఎల్ కృష్ణ మాట్లాడుతూ యాసంగిలో సాగు చేసే వివిధ పంటల్లో తీసుకోవల్సిన జాగ్రత్తలను, తెగుళ్ల నివారణకు చేపటాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. అలాగే రైతులకు వివిధ పంటల సాగులో ఎలాంటి సందేహాలు: ఉన్నా వ్యవసాయ శాస్త్రవేత్తలను కలిసి నివృత్తి చేసుకొని లాభదాయకమైన సాగు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి, గారు మాట్లాడుతూ రైతు సోదరులు సాగు లొ సమయాను సరంగా వాతావరణ మార్పులకు అనుగుణంగా సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం లొ కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ బి.రాజశేఖర్,తదితరులు ఉన్నారు.

## క్రీడా చేయూత, హైకేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు క్రీడా సామగ్రి పంపిణీ

విద్యార్థులను క్రీడలలో ప్రోత్సాహం అందించే లక్ష్యంగా క్రీడా చేయూత, హైకేర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో మధిర మండల పరిధిలోని పది ప్రభుత్వ పాఠశాలలకు రూ. 60 వేల రూపాయల క్రీడా సామగ్రిని సోమవారం పంపిణీ చేశారు. వాలీబాల్ నెట్స్, వాలీబాల్స్, వాలీబాల్ పోల్స్ ను ఆయా పాఠశాలల పి ఈ టి లకు అందించారు. ఖమ్మం జిల్లా నుండి రాష్ట్రస్థాయికి ఎంపికైన కోకో జట్టు విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల్లో క్రీడల



పట్ల ఆసక్తి పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికి తీయడమే ఈ పంపిణీ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో క్రీడా చే యూత అధ్యక్షుడు అయిలూరి వెంకటేశ్వర రెడ్డి, ఎంఇఒ ప్రభాకర్, గూడూరు కోటి రెడ్డి, జంగా కోటి రెడ్డి, హైకేర్ ఆసుపత్రి డాక్టర్ నవీన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, శ్యామ్, ప్రమీలరాణి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రామరావు, పిడి చిన్నీ, రంజాన్, విజ్జి, హర్షిత, అపర్ణ, నరసింహరావు, చైతన్య, వీర రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాస్ గారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువా గజమాలతో ఘన సన్మానం



సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ పట్టణంలోని జిల్లా బీసీ సంఘం నూతన అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాస్ నివాసంలో ఆయనని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గజమాల శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగినది పూర్తిగా న్యాయబద్ధంగా బీసీలకు అందవలసిన 42% శాతం విషయంలో పార్లమెంటు సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ధూళిపాల శ్రీనివాస్ గారికి వారి నాయకత్వంలో బీసీ సంఘం కార్యక్రమాలకు మా పార్టీ వంతుగా ఆయనకు పూర్తి సహకారం అందిస్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున తెలిపినారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాసరావు హుజూర్నగర్ మైనార్టీ నాయకుడు కార్మిక నేత షేక్ అబ్దుల్ ఖాదర్ తదితర నాయకులు పాల్గొన్నారు

## రోడ్ల పనుల విస్తరణకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరి పట్టణంలోని జగదేవపూర్ చౌరస్తాలో రోడ్ల పనుల విస్తరణకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ,టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,బర్రె జహంగీర్,నాయకులు పిట్టల బాలరాజు,బెండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాలిక చదువుకి న్యాయ సేవాధికార సంస్థ చేయూత



మహబూబాబాద్ జిల్లా లో అసలే తల్లిని కోల్పోయి, తండ్రి ఆదరణకు దూరమైన బాలిక. పైగా ఇంతవరకు సాకిన నాయనమ్మ కూడా మరణించింది. దీంతో చదువును అర్ధాంతరంగా ఆపేసింది ఆ బాలిక. ఇటీవల మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్లు పసునూరి యాకయ్య మరియు పసునూరి సరస్వతి నిర్వహించిన గడపగడపకు న్యాయం క్యాంపెయిన్ లో భాగంగా ఆ బాలిక విషయం న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి వచ్చింది. స్పందించిన సంస్థ న్యాయమూర్తి శాలిని షాకెల్లి బాలికను కస్తూరిబా గాంధీ పాఠశాలలో చేర్పించాలని జిల్లా సంక్షేమ అధికారిని కోరారు. ఈ విషయంలో సహాయం అందించేందుకు గాను న్యాయసేవాధికార సంస్థ మరో పారా లీగల్ వాలంటీర్ పి.నాగేశ్వరిని బాలికకు సహాయంగా పంపించారు. దీంతో జిల్లా సంక్షేమ అధికారి సబితా ఆధ్వర్యంలో బాలికను బాలల సంరక్షణ మండలి ముందు ప్రవేశపెట్టి అనంతరం మహబూబాబాద్ లోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో 8వ తరగతిలో చేర్పించారు. ఈ విధంగా న్యాయ సేవాధికార సంస్థ అండ వల్ల బాలిక చదువుకు భరోసా దొరికింది.

## జైపూర్ సర్కిల్ సిఐగా కె.నవీన్ కుమార్ బాధ్యతల స్వీకరణ,

రాష్ట్రపోలీస్ శాఖ నూతనంగా ఏర్పాటు చేసిన ( జైపూర్ సర్కిల్) సీఐ గా కె. నవీన్ కుమార్ సోమవారం రోజున బాధ్యతలు స్వీకరించారు, సీఐ. కె. నవీన్ కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ ద్యేయంగా ముందుకు వెళ్ళనున్నట్టు, ప్రజలు పోలీసులకు సహకరించాలని, పోలీసులు ఉన్నదే ప్రజల కోసమని, అసాంఘిక, అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం ఎంతటి వారి పైన కఠిన చర్యలు తప్పవని అన్నారు



## ప్రజావాణి లో ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలని వినతిపత్రం సమర్పించిన ఎస్సీ కమ్యూనిటీ నాయకులు



జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ప్రజావాణి లో జగిత్యాల మున్సిపాలిటి లోని తారకరామనగర్ 47,48 ఉమ్మడి వార్డు లలో గత ఎన్నికల్లో 47వార్డులో జనరల్ ,48 వ వార్డు ఎస్.టి కి కేటాయించడం జరిగింది. రాబోయే ఎన్నికల్లో 47 మరియు 48 వార్డులలో ఎస్.సి రిజర్వేషన్ కేటాయించగలరని జిల్లా కలెక్టర్ ను కోరిన (మాల,మాదిగ) ఎస్సి సంఘం సభ్యులు

ఈ కార్యక్రమం లో సంటి రాజన్న,మైల రాజు,కట్టా లక్ష్మణ్,కట్ట విరేశం,దాదిమల్ల వెంకటేష్, గైక్వాడ్ మారుతీ, గాజుల లక్ష్మణ్, సంటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం,

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, భీమారం మండల తహసిల్దార్ ఎం. సదానందం, ఎంపీడీవో మధుసూదన్ అన్నారు, సోమవారం రోజున భీమారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో దరఖాస్తులు ఏమి రాలేదని ఎంపీడీవో మధుసూదన్ తెలియజేశారు, కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అంజమ్మ, ఎంపీ ఓ సతీష్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి అరుణ్ కుమార్, ఐకెపి ఎపిఎం గడ్డం శ్రీనివాస్ గౌడ్, హెల్త్ అసిస్టెంట్ వేణు, పాల్గొన్నారు




## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే..



మల్కాజిగిరి నియోజకవర్గం, వెంకటాపురం డివిజన్ కు చెందిన ఎం. బాలరాజ్ కు సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన 48000 వేల రూపాయల చెక్కును సోమవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి లబ్ధిదారుడికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ కిషోర్ గౌడ్,

